# 20-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 1

## పార్టు - ఎ & బి

తరగతి: 9 (గరిష్ఠ మార్కులు: 40) సమయం: 2.45 గం॥

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు : 30 పార్ట్ – ఎ

**అవగాహన ప్రతిస్పందన** 12 మార్కులు

1. ఈ కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి 1×4=4 మా ॥

ఆదుర్యోధనుడంతమాత్రమును జేయంజాలడో కాని, పెం
పేదం గ్రూరతకోర్వరాదు, సిరినాకేలందునే,గ్రాసవా
సోదైన్యంబులు వచ్చు నాయరయునీ చుట్టాలకుం, గావునన్
మోదంబందుట గల్గుc గౌరవులు నేముం బొంది శ్రీనొందినన్

(లేదా)

కావున శాంతిcబొందుటయ కర్జము, దానదియట్టులుండె, శ్రీ
గావలెనంచుc, బోరితము గామియుc గోరెద మెల్ల సొమ్ములుం
బోవుటయుం గులక్షయము పుట్టుటయున్ వెలిగాcగ నొందు మై
నేవిధినైనc జక్కcబడు టెంతయు నొప్పుcజుమీ జనార్ధనా!

2. కింది పద్యాలలో ఒక పద్యాన్ని పాదభంగము లేకుండా పూరించి భావం రాయండి. 1×4=4 మా ||

అక్కటలాతులైన ..............................................................

..............................................................

..............................................................

..............................................................నీదురవస్థల కోర్వవచ్చునే?

(లేదా)

మనమునఁ బక్షపాతగతి ..............................................................

..............................................................

..............................................................

..............................................................భూపతులెల్ల నెఱుంగ నాడుమీ!

ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4×1=4 మా ||

ప్రవేశానికి ఎంపికైతే అయ్యాను గానీ అటువంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో చదవడమంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని. దాదాపు వెయ్యి రూపాయలన్నా అవసరమవుతాయి. కానీ అది నా తండ్రికి తలకు మించిన విషయం. అప్పుడు నా సోదరి జొహారా నాకు తోడు నిలబడింది. తన బంగారు గాజులు, గొలుసు కుదువబెట్టి ఆమె నాకు సహాయం చేసింది. నేను చదువుకోవాలన్న ఆమె ఆకాంక్ష, నా సామర్థ్యంపై ఆమె నమ్మకం నన్ను గాఢంగా చలింపచేసాయి. నేను నా సొంత సంపాదన మీదనే ఆమె గాజుల్ని విడిపిస్తానని ఒట్టుపెట్టుకున్నాను. అప్పుడు నాకు డబ్బు సంపాదించడానికున్న ఏకైక మార్గం కష్టపడి చదువుకుని స్కాలర్‌షిప్ సంపాదించుకోవడమే.

ప్రశ్నలు:

3. చాలా ఖర్చుతో కూడుకున్న పని ఏది?

4. అబ్దుల్ కలాం ఏమని ఒట్టుపెట్టుకున్నాడు?

5. ఆయన ఏది ఏకైక మార్గమని భావించాడు?

6. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## స్వీయ రచన 18 మార్కులు

ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2=8 మా ||

7. శివుడి నాట్య విశేషాలను వర్ణించిన పుట్టపర్తి నారాయణాచార్యుల గురించి తెలియజేయండి.

8. 'ఆత్మకథ' ప్రక్రియను వివరించండి.

9. 'శాంతికాంక్ష' పాఠ్యభాగం ఆధారంగాఎవరితోను దీర్ఘకాలవైరం ఎందుకు మంచిది కాదో తెల్పండి?

10. తన ప్రసంగంలో ఎందరినో ఆకట్టుకున్న జంఘాలశాస్త్రి మంచి వక్త అని ఎలా చెప్పగలవు?

ఈ కింది పద్యాలలో ప్రతి విభాగం నుండి ఒక ప్రశ్నకు 10 లేక 12 వాక్యాల్లో జవాబు రాయండి

**2×5=10 మా ॥**

11. అలలు కదిలినట్లు, చిరుగాలికి ఆకులు కదిలినట్లు, ప్రకృతిని పరవశింపజేస్తూ సాగిన శివతాండవంను వివరించండి.

(లేదా)

శ్రీ కృష్ణుని రాయబారిగా పంపేముందు ధర్మరాజు తమ 'శాంతి కాంక్ష'ను ఎలా వివరించాడో మీసొంత మాటల్లో రాయండి.

12. కలాం తన కలల సాకారానికి ఎటువంటి సాధనచేసి, ఆశయాన్ని సాధించాడో తెల్పండి.

(లేదా)

"ఎన్ని భాషలైనా నేర్చుకోండి కానీ మాతృభాషను మరువకండి" అంటూ మాతృభాష గొప్పతనాన్ని వివరించిన జంఘాల శాస్త్రి గురించి మీసొంత మాటల్లో రాయండి.

Regd.No. [ ] **20-B** Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## ప్రథమ భాష - తెలుగు

## పేపర్ - 1

## పార్టు - బి

తరగతి: 9 (గరిష్ఠ మార్కులు: 10)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 6 | 7 - 12 | 13 - 32 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ........................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**భాషాంశాలు : (10 మార్కులు)** **20 × ½ = 10**

గీత గీసిన పదానికి సరియైన సమాధానాన్ని బ్రాకెట్లోగుర్తించండి.

13. శ్రీకృష్ణుడు అన్ని విషయాలు ఎఱుక గలవాడు (అర్థం గుర్తించండి) ( )

ఎ) మరుపు బి) అజ్ఞానం సి) జ్ఞానం డి) ఏమరుట

14. ఘనసారమును దెచ్చి కలియజల్లు విధాన (అర్థం గుర్తించండి) ( )

ఎ) కర్పూరం బి) పటికబెల్లం సి) ఉప్పు డి) వెన్నెల

15. ధరిత్రి పుత్రిక సీత - (పర్యాయ పదాలు గుర్తించండి) ( )

ఎ) భూమి-ఆకాశం బి) ధరణి-భూమి సి) ధరణి-వారుణి డి) భూమి-పాతాళం

16. హరుడు ఆదిదేవుడు, భక్తసులభుడు (పర్యాయ పదాలు గుర్తించండి) ( )

ఎ) శివుడు, శివాని బి) బ్రహ్మ-కృష్ణుడు సి) విష్ణువు-శివుడు డి) శంకరుడు-ఈశ్వరుడు

17. రెండు దిక్కుల న్యాయం చెప్పడానికి నీవే దిక్కు (నానార్థక పదాలు గుర్తించండి) ( )

ఎ) వైపు - శరణు బి) దిశ - మొక్కు సి) దిక్కు - చిక్కు డి) దిక్కు హక్కు

18. **ఉపాధ్యాయుడు** అంటే బృహస్పతి అని చెప్పవచ్చు (నానార్థక పదం గుర్తించండి.) ( )

ఎ) ఒజ్జ బి) గురువు సి) వనస్పతి డి) అహర్పతి

19. పక్షములు కలది (వ్యుత్పత్తిని చెప్పేపదం గుర్తించండి.) ( )

ఎ) పక్షం బి) ప్రక్క సి) పక్షి డి) పాము

20. **కేశవుడు** పూజింపదగినవాడు (పదానికి వ్యుత్పత్త్యర్థమును గుర్తించండి.) ( )

ఎ) కేశి అను రాక్షసుని సంహరించినవాడు బి) కాశీయాత్ర చేసినవాడు

ఎ) కౌశికుని కుమారుడు సి) కాలకౌశికుని కుమారుడు

21. **సంతోషం** సగం బలం (వికృతిపదం గుర్తించండి.) ( )

ఎ) సంతానం బి) సతసం సి) సంతసం డి) సంక్రాంతి

22. **గద్ద** యొక్క చూపు చాలా నిశితమైనది ( ప్రకృతి పదం గుర్తించండి) ( )

ఎ) గద్దు బి) గెద్ద సి) గృధ్రము డి) గ్రధ్రము

23. **జనార్థనుడు** లోక రక్షకుడు (పదమునకు విడదీసిన రూపమును గుర్తించండి) ( )

ఎ) జన+అర్థనుడు బి) జానా+ర్థనుడు సి) జనా+అర్థనుడు డి) జనార్థ+అనుడు

24. 'అత్తునకు సంధి బహుళము' (ఇది ఏ సంధి సూత్రం) ( )

ఎ) అత్వసంధి బి) సవర్ణదీర్ఘసంధి సి) గుణసంధి డి) సరళాదేశసంధి

25. **శివతాండవం** అమరులకు ఆనందం కలిగించింది - ఏ సమాసమో గుర్తించండి. ( )

ఎ) సప్తమీ తత్పురుష బి) షష్ఠీ తత్పురుష సి) ప్రథమా తత్పురుష డి) ద్వితీయా తత్పురుష

26. **అయిదూళ్ళు** ఇచ్చిన చాలు - (గీతగీసిన పదానికి విగ్రహవాక్యం గుర్తించండి.) ( )

ఎ) అయిదనబడిన ఊళ్ళు బి) ఐదు మరియు ఊళ్ళు

సి) ఊళ్ళు అయిదు డి) అయిదు సంఖ్య గల ఊళ్ళు

27. భ, ర, న, భ, భ, ర, వ - ఇవి ఏ పద్యానికి చెందిన గణాలు ( )

ఎ) చంపకమాల బి) ఉత్పలమాల సి) శార్దూలం డి) మత్తేభం

28. శార్దూలం పద్యంలో యతిస్థానం గుర్తించండి. ( )

ఎ) 10 బి) 11 సి) 13 డి) 14

29. పగయడగించు టెంతయుశుభం బది లెస్సయడంగునేపగం- ఏ పద్యపాదమోగుర్తించండి. ( )

ఎ) ఉత్పలమాల బి) చంపకమాల సి) శార్దూలం డి) మత్తేభం

30. పగయ గల్గెనేని పామున్న ఇంటిలో నున్నయట్ల - అలంకారాన్ని గుర్తించండి. ( )

ఎ) రూపక బి) స్వభావోక్తి సి) ఉపమ డి) ఉత్ప్రేక్ష

31. ఈ కింది వానిలో వృత్యనుప్రాసాలంకార లక్షణాన్ని గుర్తించండి. ( )

ఎ) ఒకే హల్లు పలుమార్లు రావటం

బి) రెండేసి హల్లులు వెంటవెంటనే రావటం

సి) ఉపమానోపమేయములకు చక్కని పోలిక చెప్పటం

డి) ఉపమేయమును ఉపమానంగా ఊహించడం

32. తరితీపు వెన్నెలలు విసిరికొన్న విధాన

నెరజాజులవి కుప్పు నెరసికొన్న విధాన - ఇందులో అలంకారాన్ని గుర్తించండి. ( )

ఎ) లాటానుప్రాస బి) ఉపమ సి) యమకం డి) అంత్యానుప్రాస